

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 8 మే 2025 పేజీలు 9


వైభవంగా రెండవ రోజు

## పద్మావతి పరిణయోత్సవాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల నారాయణగిరి ఉద్యాన వనాల్లో జరుగుతున్న పద్మావతి పరిణయోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. పరిణయోత్సవంలో రెండవ రోజు బుధవారం వైశాఖశుద్ధ దశమి. ఇదే అసలు అలనాటి ముహూర్తదినమని పురాణాల ద్వారా తెలుస్తోంది. కనుక ఈ మూడు రోజుల పద్మావతీ పరిణయోత్సవంలో రెండవ రోజు ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇందులో భాగంగా సాయంత్రం 5.30 గంటలకు శ్రీ మలయప్ప స్వామివారు అశ్వవాహనాన్ని అధిరోహించి వేంచేయగా, వెంట స్వర్ణ పల్లకీలో శ్రీదేవి,

మిగతా 8లో



## శ్రీదుర్గా మృతి బాధాకరం : మంత్రి

**శ్రీదుర్గా తండ్రి షణ్ముగం, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**అపోలో వైద్యుల నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి శ్రీదుర్గ అకాల మరణం తనను చాలా బాధించిందని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన డిఆర్సి సమావేశ అనంతరం సాయంత్రం మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ షణ్ముగం కుమార్తె తెలుగుదేశం పార్టీ మహిళా చిత్తూర్‌పార్లమెంట్ మహిళా కార్యదర్శి శ్రీదుర్గా కుటుంబ సభ్యులను కలిసి నివా ళులర్పించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువ నాయకురాలిని కోల్పోయిందని అందుకు కారణమైన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని అపోలో వైద్యుల నిర్లక్ష్యమని తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రమాదం అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని అపోలో వైద్యులు శ్రీదుర్గకు అందించిన వైద్యవివరాలు తదితర వాటిని పూర్తిస్థాయిలో నివేదిక తయారుచేసి ఇవ్వడం, డీఆర్సీ సమావేశంలో శ్రీదుర్గ మృతిపై వైద్యుల నిర్లక్ష్యాన్ని చిత్తూరు ఎమ్మెల్యే గురజాలజగన్మోహన్, ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావులు తెలియజేశారన్నారు. ఈవారంలో జరిగే క్యాబినెట్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళుతానని తప్పకుండా అపోలో వైద్యుల, యాజమాన్యంపై చర్యలు తీసుకునే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. శ్రీదుర్గా కుటుంబాని ప్రభుత్వ, పార్టీపరంగా అన్నివిధాల ఆదుకుంటామన్నారు. శ్రీదుర్గ తండ్రి షణ్ముగం జరిగిన విషయాలు పూర్తి ఆధారాలతో కూడిన వివరాలను మంత్రికి అందిచ్చారు. మంత్రితో పాటు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడ చైర్పర్సన్ కటారి హేమలత, నగర మేయర్ ఆముద, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు కాజూరు రాజేష్, మాజీ కార్పొరేటర్లు, సీఎం విజయ, కంద, ఈశ్వర్ పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్‌గా సెల్వరాజ్ బాధ్యతలు స్వీకరణ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ చైర్మన్‌గా ఎన్నికైన వి.సెల్వరాజ్ బుదవారం బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్‌లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పట్టణంలోని తిరుపతి గంగమాంబ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కౌన్సిలర్లు, స్థానిక టిడిపి నాయకులతో కలిసి ర్యాలీగా బయలుదేరి పురపాలక సంఘం కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కమిషనర్ శ్రీనివాసరావు సమక్షంలో పురపాలక సంఘం చైర్ పర్సన్‌గా సెల్వరాజు ప్రమాణ స్వీకారం చేశారు. కుప్పం మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ మాట్లాడుతూ కుప్పం అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ తోడ్పడుతానని పేర్కొన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, ఆర్.అర్.రవి,కౌన్సిలర్లు సోము శేఖర్,సురేష్ కుమార్, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, బెండనకుప్పం బాబు, రాజారామ్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి నరేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రముఖులు పురపాలక సంఘం నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.





## అల్లూరి సీతారామరాజుకు కలెక్టర్ నివాళులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గిరిజనుల సామాజిక, ఆర్థిక దుర్భర పరిస్థితులను చూసి చలించిపోయి వారి సంక్షేమమే ధ్యేయంగా బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన అల్లూరి సీతారామరాజు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్లూరి

మిగతా 2లో

## గంగమ్మ జాతరలో భక్తుల బైరాగి వేషధారణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో బుధవారం గంగమ్మ జాతర సందర్భంగా భక్తులు బైరాగి వేషం ధరించి అమ్మవారికి మొక్కులు చెల్లించి దర్శనం పొందారు. ఇది అనాదిగా వస్తున్న సంప్రదాయం. తొలిరోజు భక్తులు బైరాగి వేషంతో అమ్మవారిని పూజించడం జాతరలో ప్రత్యేక ఆచారం. తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ఆలయానికి విచ్చేసి ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అన్నారు. ఆలయ ఈఓ జయకుమార్ మాట్లాడుతూ పాలెగాళ్ల

మిగతా 8లో



## మంత్రి లోకేష్‌కు నెలవల అపూర్వ స్వాగతం

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గ పర్యటనలో భాగంగా నాయుడుపేట పుతలపట్టు 71వ జాతీయ రహదారిపై పెళ్లకూరు మండల వద్ద ఆంధ్రప్రదేశ్ ఐటి మరియు విద్యా వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌కు సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు డా.నెలవల విజయశ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఘన స్వాగతం పలికారు. వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య,టీడీపీ సీనియర్ నాయకులు పాపాడి రాజా రెడ్డి, పాలచురు సుబ్బరామయ్య,వేలూరు రమణయ్య, నేలపల్లి సిద్దులయ్య నాయుడు,హరి నాయుడు,ముని కృష్ణా రెడ్డి,మస్తాన్ రెడ్డి శిరసనంబేటీ చైతన్య కృష్ణా రెడ్డి, నర్రావుల లోకేష్ నాయుడు,నూతల పాటి ప్రసాద్ నాయుడు,దువ్వూరు రాకేష్ రెడ్డి,తాళ్ల యుగంధర్ గౌడ్, మారా బత్తిన గురవయ్య, మునీంద్ర పాల్గొన్నారు.



## మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ

**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండల వికృత మాల పంచాయతీలో ఆకస్మాత్తుగా మరణం చెందిన వన్నె కుల క్షత్రియులు సీనియర్ నాయకులు బీసీ సంఘం జిల్లా సీనియర్ నాయకులు వైసిపి సీనియర్ నాయకులపై మాల ఎల్లప్ప రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఎల్లప్ప రెడ్డి కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం. ఎక్స్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీవాణి. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వద్ద తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి. ఇంచార్జ్ గున్నేరు కిషోర్ రెడ్డి. ఏర్పేడు కన్వీనర్ రమణయ్య యాదవ్. శ్రీకాళహస్తి బీసీ కన్వీనర్ శివ. ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి. వైసీపీ సీనియర్ నాయకులు బండారుపల్లి ముని కృష్ణారెడ్డి. మాద మాల సర్పంచ్. వికృతి మాల సర్పంచ్ రామ్మూర్తి. వైసిపి సీనియర్ నాయకులు రామయ్య చారి. రాజశేఖర్. బాబు రెడ్డి. సోషల్ మీడియా అధ్యక్షులు కేశవులు. గెరటరెడ్డి కే మునిరత్నం. గిరి గౌడ్. హరి. ముని గౌడ్. గణపతి రెడ్డి పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్‌ను కలసిన సింగం శెట్టి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను రేణిగుంట విమానాశ్రయంలో బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువతో ఘనంగా సత్కరించారు. నారా లోకేష్ కు వేసిన శాలువను తిరిగి ఆయన సింగంశెట్టి సుబ్బరామయ్యకు వేసి సత్కరించారు. రాబోయే రోజుల్లో మంచి శుభవార్త వింటావని నారా లోకేష్ సుబ్బ రామయ్యకు సూచించారు. అనంతరం మంత్రి నారా లోకేష్ సత్యవేడు పర్యటనకు బయలుదేరి వెళ్లారు.



## పోలేరమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట నడిబొడ్డున కలిసి ఉన్న గ్రామ దేవత పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవ వేడుకలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ పాల్గొన్నారు. వారికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.జాతర కార్యక్రమాలను సాంప్రదాయం మేరకు విజయవంతం చేయడంలో ప్రభుత్వ శాఖలు సఫలీకృతం అయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో రైతులు సుభిక్షంగా ఉండాలని తిరుపతి పూజలు నిర్వహించారు.



# అల్లూరి సీతారామరాజుకు కలెక్టర్ నివాళులు

(మొదటిపేజీ తరువాయి)

సీతారామరాజు వర్ధంతి సందర్భంగా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు..జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. విశాఖ జిల్లా పాండ్రంగిలో 1897 జులై 4న అల్లూరి సీతా రామరాజు జన్మించారని వారి స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు అన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం సాధ్యమని నమ్మి తన ప్రాణాలను సైతం అర్పించిన మహాయోధులు అల్లూరి సీతారామరాజు అన్నారు. గిరిజన ప్రాంత ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించడంలో అల్లూరి సీతారామరాజు ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. భారతదేశంలో బ్రిటిష్ వారు చేస్తున్న దోపిడీపై గిరిజన ప్రజలలోచైతన్యం కలిగించడంలో ప్రత్యేక కృషి చేశారని కొనియాడారు. కావున అల్లూరి సీతారామరాజు ఆదర్శాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సీఈవో మోహన్ కుమార్, దేశ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా పోలేరమ్మ జాతర

### పోలేరమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట నడిబొడ్డున కలిసి ఉన్న గ్రామదేవత పోలేరమ్మతల్లి జాతర మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారిని వేలాది భక్తులు దర్శించుకున్నారు. నాయుడుపేట పట్టణం లో వెలసి ఉన్న గ్రామదేవత పోలేరమ్మ జాతర వైభవంగా ప్రారంభమైంది. ఆలయాన్ని ప్రత్యేక పుష్పాలు, విద్యుత్ దీపాలతో శోభయమానంగా తీర్చిదిద్దారు. జాతర సందర్భంగా సాంప్రదాయ బద్ధంగా పడమటి వీధిలోని కుమ్మరిమిట్ట వద్ద అమ్మవారి విగ్రహాన్ని తయారు చేసి అత్తగారి ఇళ్లైన శెట్టిపల్లి వారి వీధిలో అలంకరించి బేరిపేట వద్ద నుంచి ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన తీసుకు వచ్చిన ప్రత్యేక వాహనంలో అమ్మణ్ణిని పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చి గడియారం సెంటర్ వద్ద చలువ పందిళ్లతో ఏర్పాటు చేసిన సప్పరంలో ప్రతిష్ఠించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పోలేరమ్మ పట్టణ పురవీధుల్లో ఊరేగుతున్న సమయంలో భక్తులు కొబ్బరికాయలు కొట్టి, పొంగళ్లు పెట్టి కుంభాలు పోసి, వెయి కళ్ల కుండలతో మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మణ్ణి ఊరేగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన డీజే, తీన్‌మార్ బ్యాండ్లతో పాటు, వివిధ అమ్మవారి రూపాల ప్రత్యేక నృత్యాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. దీంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొనింది.





# నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలి

### మంత్రి నారా లోకేష్‌కు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం వినతి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆంధ్రరాష్ట్రంలో నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్‌కు బుధవారం రేణిగుంట విమానశ్రయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం వినతిపత్రం అందజేశారు. సత్యవేడులో వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు బుధవారం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌ని కలసి వినతి పత్రం అందజేశారు. చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ ధన్వంతరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలోని క్షౌరశాలలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు జీవో అమలు చేసి ఆదుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌కు భారీగా నిధులను కేటాయించి వారి సంక్షేమం అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. అలాగే శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైన ఆదోనికి చెందిన నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని గౌరవ మంత్రివర్యులకు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం గారు వినతి పత్రం అందజేశారు.



## ఎన్‌పీ.విక్రమ్ జన్మదిన వేడుకలు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని టిడిపి యువ నాయకుడు ఎన్ఆర్ఐ ఎన్‌పీ విక్రమ్ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు ఎన్‌పీ జయ ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా బుధ వారం నిర్వహించారు. మొదటగా భారీ కేక్‌కట్ చేసి పార్టీ అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు పంచి పెట్టారు. అన్న దాన కార్యక్రమాలు అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో 41 పంచాయతీలకు గాను యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి జనార్ధన్ గౌడ్, కోకా ప్రకాష్ నాయుడు, తగ్గువారిపల్లి లోకనాథ్ నాయుడు అండ్ బ్రదర్స్, హేమచంద్రనాయుడు, సూరినాయుడు, బిసి రవీంద్రనాయుడు, నరసింహనాయుడు బెజవాడ చందు, బెజవాడ నవీన్, భార్గవ్‌చౌదరి, కొక కేశవ, టిడిపి రమణ, రమేష్, వెంకటేష్, శివ, బాలకృష్ణ నాయుడు, యువత అధ్యక్షుడు రమేష్, టి హరి ప్రసాద్, గిరిబాబు, స్వామి దాస్, గిరి, లోకేశ్వర్, షబీర్, మహేష్, దాము, నలగాంపల్లి బీసీ కాలనీ యూత్, 41 గ్రామాల ప్రజలు, యువత, అభిమానులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని నాయుడుపేట, గొట్టిప్రోలు గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసు కోవాలని ప్రధానోపాధ్యాయులు పి.రవీంద్రయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు. 3వ తరగతిలో 40 ఖాళీలకు రిజర్వేషన్ ప్రకారం ఇస్తామన్నారు. 4వతరగతిలో 30, 5వ తరగతిలో 32, 6వ తరగతిలో 26, 7వ తరగతిలో 2,9వ తరగతిలో 2 బ్యాక్ లాగ్ ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. గిరిజన బాలురు విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలనుకున్నారు. మే 8వ తేదీ నేటి నుండి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు 9491435025, 8331801706, 9346428704 నెంబర్ల ను సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.



## చెట్లు నరికివేతపై పోలీసులకు ఫిర్యాదు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తమ్మిన పట్నం గ్రామంలో జీడి మామిడి చెట్లు నరికివేతపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 3న తమ్మినపట్నం గ్రామానికి చెందిన తిరుపతి ప్రసాద్ అతని కుమారులు తనకు చెందిన పొలం సర్వే నంబర్ 640లోని జీడి మామిడి చెట్లు పదింటిని నరికి వేసినట్లు బాధితుడు మురళీకృష్ణ పేర్కొన్నారు. తోట వద్ద కాపలాదారులు కనుక్కుని పట్టు కునేందుకు ప్రయత్నించగా ట్రాక్టర్ సహా పరారైనట్లు తెలిపారు. అక్రమంగా చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నారు.

## ఆటో బోల్తా... డ్రైవర్‌కి గాయాలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ వైఎస్ఆర్ విగ్రహం మలుపు వద్ద పల్లిపట్టు నుండి పుత్తూరుకు ఆటోలో ఎర్రగడ్డలు వేసుకుని వెళ్తుండగా మలుపు వద్ద బోల్తా పడటంతో డ్రైవర్‌కి గాయాలు తగిలాయి. గాయపడిన డ్రైవర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స నిర్వహిం చుకుని వెళ్ళిపోయాడు.



## సురేష్ నాయుడుకు శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో శాఖమూరి సురేష్‌నాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. వారి భౌతికకాయానికి శ్రీకాళ హస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళ హస్తి పట్టణం తెలుగు దేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఘన స్వాగతం పలికారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం పర్యటన నిమిత్తం బుధవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్.అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో ఘన స్వాగతం

**సూళ్లూరు పేట రూరల్, మేజర్‌న్యూస్:** విద్యాశాఖమంత్రి నారా లోకేష్ నాయుడు శ్రీసిటి పర్యటనలో భాగంగా బుధవారం తిరుపతి జిల్లా చేరుకున్నాడు. తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్ నివాసం వద్ద సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.విజయశ్రీ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, కలిసి నారాలోకేష్‌కి నిమ్మ కాయలతో ఏర్పాటు చేసిన గజమాలతో ఘనస్వాగతం పలికారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పుష్పగుచ్ఛం మంత్రికి అందజేశారు.





## అంధకారంలో ఎం.జంగాలపల్లి దళిత కాలనీ

### మరమ్మతులకు గురైన ట్రాన్స్ఫార్మర్.. పట్టించుకోని అధికారులు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** జగనన్న పల్లె వెలుగు పోయి, చంద్రన్న కాంతి వచ్చింది. కానీ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ మరమ్మతుకు గురైనా కనీసం పట్టించుకునే వారు లేకపోవడం, నిర్వహణ గాలికి వదిలేయడంతో 5రోజులుగా అంధకారంలో ఉంటున్నామని చిట్టమూరు మండలం మర్లమూడి జంగాలపల్లి దళితులు మేజర్ న్యూస్ ఎదుట వాపోయారు. రాత్రి వేళల్లో రోడ్డుపైకి రావాలంటే చీకట్లో బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ పాడైపోగా మరమ్మతులు చేపట్టకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామన్నారు. ఎప్పుడు ఏ వైపు నుంచి విషసర్పాలు వస్తాయోనన్న ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం నుండి గ్రామానికి విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో రాత్రిళ్లు భయంభయంగా గడుపుతున్నామన్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు త్వరిత గతిన మరమ్మత్తులు చేపట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## విద్వేషాలు రెచ్చకొట్టే విధమైన మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తే చట్టపరమైన చర్యలు

### జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పాకిస్తాన్ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఉద్వేష పూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేస్తే చర్యలు తప్పవు. అంతే కాకుండా పోస్ట్ చేసిన ఆడియో, వీడియో మెసేజ్‌ల రూపంలో గ్రూపుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించిన అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా నిర్ధారణ చేసుకున్న తరువాత మాత్రమే గ్రూపులలో షేర్ చేయాలి. అలా కాకుండా మెసేజ్లను ఫార్వర్డ్ చేస్తే గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలా కాకుండా పోలీస్ వారి ఆదేశాలను ఉల్లంఘించి అవాస్తవమైన, విద్వేషపూరితమైన మెసేజ్లను, ఆడియో, వీడియోలను షేర్ చేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడమని ఆయన హెచ్చరికలు జారీ చేశారు.



# ఎస్వీ వైద్య కళాశాలలో అల్లూరి సీతారామరాజుకి ఘననివాళి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్వి వైద్య కళాశాల, రుయా ఆసుపత్రిలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమం ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత నెలలో ఇచ్చిన జీవో ప్రకారము ప్రతి నెల ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహించాలని జిఓ ఆర్‌టి నెంబర్ 689, విడుదల చేసింది. అందులో భాగంగా ఈరోజు ఎస్ వి వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి ప్రాంగణంలో అల్లూరి సీతారామరాజు వర్ధింతిని నిర్వహించడం జరిగింది. అల్లూరి సీతారామరాజు ఫోటోకు పూలమాలతో సత్కరించి అల్లూరి సీతారామ రాజు అమర్ రహే అనే నినాదాలు చేశారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి తెలుగు వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు. అడవిబిడ్డల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శం. నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరిటెండెంట్ డాక్టర్ జె రాధ, ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ ఏఎస్ కిరీటి, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ శ్రీనివాస్ యాదవ్, ఎస్వి వైద్య కళాశాల, అసిస్టెంట్ డైరెక్టర్ (పరిపాలన) ఉమాదేవి, వైద్య అధ్యాపకులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.



# అభివృద్ధిని చేతల్లో చూపిస్తున్నాం : ఎమ్మెల్యే గురజాల

**– సిమెంట్ రోడ్లు, కాలువలు, నూతన బోర్లకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే గురజాల**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరును అభివృద్ధి చేయడమే తమ ప్రధాన అజెండా అని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే అభివృద్ధి పనులు పూర్తి చేసి చేతల్లో చూపించామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో పలు వార్డుల్లో రూ.78.94 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద బుధవారం ప్రారంభించారు. 5వ వార్డు పరిధిలో చంగ్రాయమిట్టలో సిమెంట్ కాలువ, 7వ వార్డు మురుగానిపల్లిలో నూతన బోరు, మోటారు, 8వ వార్డు మైత్రి నగర్ లో సిమెంట్ రోడ్డు, 10వ వార్డు ఎన్.బి కాలనీలో సిమెంట్ కాలువ, 11వ వార్డు పరిధిలోని జీకేపురంలో నూతన బోరు, మోటారు, 15వ వార్డు పరిధిలో ప్రశాంత్ నగర్, జీకేనగర్‌లో నూతన బోర్లు, మోటార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిత్తూరు అభివృద్ధి గురించి మాట్లాడే వారు.. గత పది నెలల కాలంలో మేము చేసిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను కళ్ళు తెరిచి చూడాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చిత్తూరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు.

**పారిశుద్ధ్య కార్మికురాలికి ప్రత్యేక గుర్తింపు :** చిత్తూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికురాలికి ప్రత్యేక గుర్తింపు లభించింది. 15వ వార్డులో నూతన బోరు మోటర్ ప్రారంభోత్సవం సందర్భంగా.. ఇక్కడే విధుల్లో ఉన్న నగరపాలక పారిశుద్ధ్య కార్మికరాలు మంగమ్మను పిలిచి ఆమె చేతులు మీదుగా నూతన బోరు మోటారు స్విచ్ ఆన్ చేయించారు. దీంతో కార్మికురాలి సంతోషానికి అవధులు లేకుండా పోయింది. పలు ప్రారంభోత్సవాలను ఎమ్మెల్యే స్థానిక నాయకుల చేతనే చేయించడం విశేషం. అభివృద్ధి ప్రారంభోత్సవాల కోసం వార్డులోకి వెళ్ళిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు పూలు చల్లి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్థానిక మహిళలతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగాక్షమను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జిలు, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.







# టీటీడీ బోర్డు అత్యవసర సమావేశం

**– టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఏడుకొండలకు ఆనుకొని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించరాదని నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బుధవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇది వరకే తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలోని సర్వే నెం.604లో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ (ఏపీటీఏ) కు చెందిన 24.68 ఎకరాల భూమిని టీటీడీకి బదలాయించాలని గతంలో టిటిడి బోర్డు నిర్ణయం తీసుకోవడమైనది. ఆ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ సర్వే నెం.588–ఏ లో ఉన్న టీటీడీకి చెందిన 24.68 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏ బదలాయింపునకు టిటిడి బోర్డు ఆమోదం తెల్పడమైనది. అదేవిధంగా తిరుపతి రూరల్ లోని సర్వే నెం.604లోని ఏపీటీఏకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టీటీడీకి బదలాయించడం, దానికి బదులుగా తిరుపతి అర్బన్ లోని సర్వే నెంబర్ 588–ఏ లోని టీటీడీకి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని టిటిడి బోర్డు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జెఈవో వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు ,దేవాదాయ శాఖ సెక్రటరీ వినయ్ చంద్, కమిషనర్ రామచంద్ర మోహన్ పాల్గొన్నారు.



# అకాల వర్షం భీభత్సంతో విద్యుత్ శాఖకు రూ.10 లక్షలు నష్టం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి, కాసరం, పిల్లమేడు, దయనేడు తదితర గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేల కొరిగి మంగళవారం రాత్రి విద్యుత్ అంతరాయం కలిగింది. దీంతో హుటాహుటిన స్పందించిన మండల విద్యుత్ శాఖ అధికారి బాలాజీ తన సిబ్బందితో కలిసి మరమ్మత్తులు నిర్వహించారు. మండలంలో సుమారు 50 కరెంట్ స్తంభాలు, ఒక ట్రాన్స్ఫార్మర్ పాక్షికంగా దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు. వాటి విలువ సుమారు 10 లక్షలు నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు.

# ఏపీలోకూడా మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా ప్రమోట్ చేయాలి

**పలమనేరు, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లాగా ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మినీ అంగన్వాడి వర్కర్లను మెయిన్ అంగన్వాడి టీచర్లుగా ప్రమోట్ చేయాలని ఏపీ ఫోరంపర్ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్స్ యూనియన్ చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు డి.వి. మునిరత్నం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగా బుధవారం పలమనేరు పట్టణంలో జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు మాట్లాడుతూ... ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్స రాల నుండి రెండు తెలుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్న మినీ అంగన్వాడి వర్కర్లు మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని నిరంతరం పోరాటాలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినంత చలనం రాలేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తిస్తూ జీవో నెంబర్ 306 ను విడుదల చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. తెలంగాణ ఎన్నికల అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, మినీ వర్కర్లను ప్రమోట్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలను నిజం చేశారని కొనియాడారు. ఏపీలో మాత్రం అంగన్వాడీలకు తీవ్రమైన అన్యాయం చేస్తూ పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా వారి చేత పని భారంతో పాటు వెట్టిచాకిరి చేయిస్తున్నారని మండిపడ్డారు. ఐదు సంవత్సరాలు ప్రజాప్రతినిధులుగా పనిచేసే ఎమ్మెల్యేలకు లక్షల్లో వేతనాలు పెంచుకుంటున్నారని కష్టపడే అంగన్వాడీలకు ఎందుకు వేతనం పెంచలేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కన్నా అంగన్వాడి టీచర్లు ఎక్కువ కష్టపడుతున్నారనే విషయం ప్రభుత్వాలకు తెలిసినా ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేకమైన యాప్లు ఇచ్చి ఇబ్బందులు పెట్టిన అలుపెరగ కుండా టార్గెట్ పూర్తిచేసి రిపోర్టులు సమర్పిస్తున్నా అటువంటివారిపై సవత తల్లి ప్రేమ చూపడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్పందించి మినీ వర్కర్లను ప్రమోట్ చేస్తూ కనీస వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రా డ్యూటీ ఇవ్వాలని పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని వివిధ రకాల యాప్ల భారం తగ్గించాలని కోరారు.



# వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న విశ్వహిందూ పరిషత్ అతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని విశ్వహిందూ పరిషత్ అతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఎచ్పీ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ల రవి కుమార్, జాతీయ కార్యదర్శి రాఘవులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపందితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల విశ్వహిందూ పరిషత్ అతర్జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ పహల్గాం ఎటాక్ కు ప్రతికార చర్య భారత్ చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేయడం శుభ పరిణామమని అన్నదాన్ని వ్యక్తం చేశారు. ధర్మం, శాంతి కోసం భారత్ పోరాటం చేస్తోందన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా భారత్‌పై ఉందని తెలియజేశారు. దేవుడే మనకు తోడుగా ఉన్నాడని అన్నారు.



# ప్రపంచ న్యాయవాదులు సంఘం మెడల్ ఆఫ్ ఆనర్' అందుకున్న తొలి భారతీయ న్యాయవాదిగా భువన్ రిభు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ప్రపంచంలో అతి పెద్ద న్యాయ సంబంధిత బాలలు రక్షణ నెట్ వర్క్, ఇది భారతదేశంలో 416 జిల్లాల్లో ఎన్జీఓ భాగస్వాములుతో పని చేస్తోంది. తిరుపతి జిల్లా బాల్య వివాహం లేని జిల్లాగా మార్చే దిశగా ప్రగతి సంస్థ, భువన్ రిభు న్యాయ పరమైన వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో పనిచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ముఖ్యంగా తిరుపతి జిల్లాలో భువన్ రిభు న్యాయ పరమైన చొరవలు పలువురు గిరిజన మరియు బలహీన బాలలుకు ఉపయోగపడే విధంగా రాష్ట్రస్థాయి విధానాలపై ప్రభావం చూపాయి. ఈ అంతర్జాతీయ గుర్తింపు, తిరుపతి జిల్లాలో బాలలు రక్షణ పనులకు ప్రోత్సాహాన్ని ఇచ్చే అంశంగా మారింది. 2030 నాటికి బాల్య వివాహం లేని తిరుపతిని సాధించాలన్న సంకల్పానికి ఇది పిలుపుగా నిలిచింది. జే ఆర్ వ్యవస్థాపకుడు ప్రముఖ బాలల హక్కులు న్యాయవాది భువన్ రిభు, డొమినికన్ రిపబ్లిక్‌లో జరిగిన వరల్డ్ లా కాంగ్రెస్ సందర్భంగా ప్రపంచ న్యాయవాదులు సంఘం నుండి మెడల్ ఆఫ్ ఆనర్' పొందిన మొదటి భారతీయ న్యాయవాదిగా నిలిచారు. ప్రగతి సంస్థ జే ఆర్ సి యొక్క భాగస్వామిగా తిరుపతిలో పని చేస్తుండటంతో భువన్ రిభుకు ఆ ప్రాంతంతో ముడిపడి ఉన్న బలమైన సంబంధాలున్నాయి. ఈ గౌరవం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి. రమణ మాట్లాడుతూ, భువన్ రిభు జీకి ఈ గౌరవం లభించడం, వ్యక్తిగతంగా కాకుండా మాకు అందరికీ గర్వకారణం. రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా పాలనాధికారులు మద్దతుతో తిరుపతిని 2030 నాటికి బాల్యళవివాహం లేని జిల్లాగా మార్చడానికి మా కృషి కొనసాగుతుంది. ఒక్క బాలుడిని కూడా బలవంతపు శ్రమ కోసం అక్రమంగా తరలించకుండా కాపాడతామని సంకల్పిస్తున్నాము. ఈ గౌరవం మాకు కొత్త ప్రేరణనిస్తుంది. ఈ సందర్భంగా జె ఆర్ సి జాతీయ కోఆర్డినేటర్ రవికాంత్ మాట్లాడుతూ ఈ పురస్కారం, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్‌వర్క్‌కే కాదు, భారతదేశంలో బాలల హక్కులు ఉద్యమానికే గౌరవం. ఇది న్యాయ చొరవల ద్వారా పిల్లలు హక్కులను కాపాడగలమన్న నమ్మకాన్ని పెంచుతుంది.

# గిరిజనుల అభివృద్ధికి ధర్తీ ఆబా జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకంతో సాధ్యం

## – డిఆర్ఓ మోహన్ కుమార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ధర్తీ ఆబా జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం ద్వారా గిరిజన గ్రామాన్ని సమగ్ర స్థిరమైన అభివృద్ధి సాధించడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి మోహన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎస్.మూర్తితో కలసి ధర్తీ ఆబా జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకంకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ధర్తీ ఆబా జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం ద్వారా చిత్తూరు జిల్లా, పలమనేరు మండలం, జగమర్ల గిరిజన గ్రామాన్ని సమగ్ర స్థిరమైన అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. దేశంలో ఎక్కువుగా ఉన్న 63, 243 గిరిజన గ్రామాలను గుర్తించి గిరిజన గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2024 అక్టోబర్ 02 న ధర్తీ ఆబా జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అందులో చిత్తూరు జిల్లాలో పలమనేరు మండలం జగమర్ల ఎస్టీ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. 194 కుటుంబాలు, 659 మంది ఉంటే అందులో 110 గిరిజన కుటుంబాలు 418 మంది వున్నారు ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం గిరిజన గ్రామంలో సామాజిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య జీవనోపాధిలో కీలకమైన అంశాలను గుర్తించి వీటి ద్వారా గిరిజన గ్రామం సమగ్ర మరియు స్థిరమైన అభివృద్ధి సాధించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని సంక్షేమ పథకాలు గిరిజనలకు అందేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డి ఆర్డీఏ,విద్యా, వైద్యం,స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్, జిల్లా పంచాయతీ అధికారి,వ్యవసాయ అనుబందశాఖలు,విద్యత్, టెలికమ్యూనికేషన్స్, నైపుణ్య అభివృద్ధి,ఉపాధి శాఖల అధికారు జగమర్ల గిరిజన కాలనీకి వెళ్లి పరిశీలించాలన్నారు. వీటికి సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ అధికారి 144 అంశాలకు సంబంధించిన పార్మెట్ అందజేయడం జరుగుతుందని అందులో మీ శాఖ సంబంధించిన వివరాలను నింపి అందజేయాలన్నారు. సంబంధిత శాఖలు అందజేసిన వివరాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ గారు ప్రతినెల జిల్లా స్థాయి కమిటీలు చర్చించడం జరుగుతుందని తెలిపారు. శాఖలవారు అందజేసిన సమాచారాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పలమనేరు మండల స్థాయిలో కూడా మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి వెంకటేశ్వరి,జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మజ,గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈ ఈ.పి.వి.నరేంద్ర, ఎస్ ఎస్ ఏ పిఓ.యం. వెంకటరమణ, విద్యుత్ శాఖ డీఈ చిన్నప్ప,పంచాయతీ రాజ్ డి ఈ అనిత, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సర్వాన్ని త్యాగం చేసిన మహనీయులను గుర్తు చేసుకోవడం మన కర్తవ్యం

## అల్లూరి సీతారామరాజు వర్ధంతిలో ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** దేశాన్ని ధర్మాన్ని కాపాడుకునే క్రమంలో సర్వాన్ని త్యాగం చేసిన మహనీయులను గుర్తు చేసుకోవడం మన కర్తవ్యం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., బుధవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా తన క్యాంపు కార్యాలయం నందు చిత్రపటానికి పూలమాలవేసి నమస్సుమాంజలి అర్పించినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశాన్ని, ధర్మాన్ని కాపాడుకునే క్రమంలో సర్వాన్ని త్యాగం చేసిన మహనీయులను గుర్తు చేసుకోవడం ప్రతి భారతీయుని ప్రాథమిక ధర్మమన్నారు. ఆయన నోటి వెంట మాట విన్న అనేక మంది ప్రజలు ఆకర్షితులయ్యారని కొనియాడారు. మన్యం ప్రజల యొక్క దీనస్థితిగతులను చూసి బ్రిటిష్ అధికారుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించినటువంటి మహనీయుడు శ్రీఅల్లూరి సీతారామరాజుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రవీంద్ర రెడ్డి చంద్రశేఖర్ ఆర్మీడ్ రిజర్వు, ఆర్.ఐలు రాజశేఖర్ రెడ్డి, రమణ రెడ్డి, రమణ, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ దంపతులకు సన్మానం

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులను తెలుగుదేశం పార్టీ నేత, ఎస్‌జె జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ ఘనంగా సన్మానించారు. నాయుడుపేట లో జరిగిన శ్రీ పోలేరమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులు అమ్మవారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం పోట్లపూడి రాజేష్ నివాసంలో జరిగిన జాతర విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ ఎమ్మెల్యే దంపతులకు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు రాజేష్ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.



# ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచండి

## – కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి గంగమ్మ ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ భక్తులతో మాట్లాడి వారికి కావాల్సిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతర కు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. క్యూ లైన్ల వద్ద భక్తుల మధ్య తోపులాట జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఆలయ ఈ.ఓ. జయకుమార్, ఏసీపీ బాలాజీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి పాల్గొన్నారు.



# ఐడిఎఫ్‌సి బ్యాంక్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి

## – చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఐడిఎఫ్‌సి బ్యాంక్ తమ శాఖలను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. చిత్తూరు నాయుడు బిల్డింగ్ వద్ద నూతనంగా ఏర్పాటు అయిన ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ బ్రాంచ్ ను జిల్లా కలెక్టర్ ఐ డి ఎఫ్ సి బ్యాంక్ స్టేట్ హెడ్ గోపి తో కలసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐ డి ఎఫ్ సి బ్యాంక్ జిల్లాలో రైతులకు విరివిగా ఋణాలు అందించాలని, జిల్లా యంత్రాంగం ద్వారా పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో వివిధ రకాల బ్యాంకు లకు సంబంధించి 350 పైగా బ్రాంచ్ లు ఉన్నాయని, ఐ డి ఎఫ్ సి బ్యాంక్ బ్రాంచ్ లను గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసి రైతులకు విరివిగా ఋణాలు అందించాలని, ఋణ సౌకర్యం అందించగలిగితే వ్యవసాయం, ఉద్యాన పంటలు, పాడి పరిశ్రమల పై ఆధారపడిన రైతుల ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందన్నారు. జోనల్ హెడ్ వేణు గోపాల్ రాజు మాట్లాడుతూ ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ బ్రాంచ్ ను చిత్తూరు పట్టణంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. ఐ డి ఎఫ్ సి బ్యాంక్ ద్వారా చిన్న, సన్నకారు రైతులకు నుండి చిన్నతరహా పరిశ్రమల వరకు ఋణాలు కల్పించడం జరుగుతుందన్నారు. బ్యాంక్ లో 24 గంటలు పని చేసే అధునాతన సిడిఎం మెషిన్ ఉందని, ఆధర్ తో నిమిత్తం లేకుండా ఫింగర్ ప్రింట్ తో సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి దుర్గా రామక్రిష్ణ, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు, బ్యాంక్, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా వాసవీ అమ్మవారి జయంతి

**పలమనేరు, మేజర్ న్యూస్:** వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం పలమనేరు పట్టణం నందు వాసవి అమ్మవారి జన్మదిన సందర్భంగా ఉదయం ప్రత్యేక అభిషేకములు శ్రీ లక్ష్మి కుంకుమార్చన శ్రీ లలితా మహా హొమ పూర్ణాహుతి అన్నదానం చేయడం జరిగిందన్నారు. సాయంత్రం పురవీధుల గూండా అమ్మవారి ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వాసవి ఉత్సవ కమిటీ సభ్యుల చేత నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆర్.వి.సుభాష్ చంద్రబోస్, ఆర్యవైశ్య మండలి, సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, అనుబంధ సంస్థలు, శ్రీ వాసవి కనకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు,పట్టణ ఆర్యవైశ్య సోదర సోదరీమణులు భక్తులు పాల్గొన్నారు.



# నాంచారమ్మ ఆలయ పూజారి జగన్నాథం మృతి

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం తిమ్మిరెడ్డి పల్లి తేనెపల్లి కట్టమీద వెలసియున్న నాంచారమ్మ ఆలయ పూజారి బూసి పల్లెకు చెందిన తేనెపల్లి జగన్నాథంకు రెండు నెలలుగా ఆరోగ్యం బాగోలేక మంగళవారం రాత్రి మృతి చెందాడు. గత రెండు సంవత్సరాలుగా నాంచారమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసి ప్రజల కోర్కెలు తీర్చే పూజారిగా పేరుతెచ్చుకున్నాడు జిల్లా నలుమూలల నుండి భక్తులు మంగళవారం, శుక్రవారంలో ఆలయానికి వచ్చి అమ్మవారికి పొంగళ్ళు పెట్టి తమ మొక్కులను తీర్చుకునేవారు. పూజారి మృతితో ప్రజలు భక్తులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు.



## నూతన ఎంపీడీవో శుభాకాంక్షలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు



**గుడిపాల, మేనేజర్ న్యూస్:** మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన శిరీష మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. దుస్సాలతో సత్కరించి స్వాగతం పలికారు.అనంతరం మండల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర తెలుగు యూత్ అధికార ప్రతినిధి గోళ్ళ హేమాద్రి నాయుడు, మాజీ జెడ్పిటిసి సుమతి,సర్పంచ్ అరుణ్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షులు శంకర్ చౌదరి, నాయకులు జయదేవనాయుడు, రవి నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, చిట్టి యాదవ్, విల్సన్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రైతులకు వ్యవసాయంపై సాంకేతిక పరిజ్ఞానం అవసరమని వ్యవసాయ శాఖ అధికారిని హేమలత అన్నారు. కార్వేటినగరం మండలం గోపి శెట్టిపల్లి పంచాయతీ నాగిరెడ్డిపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో 30 మంది రైతులకు స్మార్ట్ ఫోన్, ఆధునిక డిజిటల్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన గంగ జాతర



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్ కెవిబిపేట పంచాయతీ, సురేంద్ర నగరం పంచాయతీలో వైభవంగా గంగ జాతరలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి అమ్మవారి ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతిచ్చ, పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. జాతర సందర్భంగా విచిత్ర వేషధారణ భక్తులను ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవార్లను నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుద్దీపన ఏర్పాటు చేశారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎస్సై రాజ్ కుమార్ గట్టి బందోబస్తు నిర్వహించారు.

## మహిళలు దైవంతో సమానం



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి కొత్త వీధిలో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయము నందు అమ్మవారి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవముగా జరిగాయి. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానము మేరకు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతి స్వామినీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి వజ్రాలతో పొదిగిన తిలకం బొట్టు, సారె సమర్పించారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ నారీ ఏవ నారాయణీ, ఆ నారాయణి నారీ రూపంలో అప్పుడప్పుడు తన రూపాన్ని మానవాళి కి దర్శనము ఇస్తూ ఉంటుంది, ఆ విధముగా కారణజన్ములుగా జన్మించినటువంటి వారే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అని వివరించారు.ప్రతి నారీ కూడా ఒక నారాయణి అంటే దేవతతో సమానమని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా సంవత్సరంలో ఒకరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు, మన భారతదేశంలో ప్రతిరోజు ఏదో ఒక విధముగా దేవతలను ఆరాధన చేస్తుంటాము కనుక ప్రతిరోజు మనకు మహిళా దినోత్సవముతో సమానము అని అనుగ్రహభాషణ చేశారు. ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌పై కుప్పం యువత హర్షం



**కుప్పం, మేజర్ న్యూస్:** భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై హర్షం వ్యక్తం చేసిన కుప్పం యువత పెద్ద ఎత్తున ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని నేతాజీ రోడ్డు నందు యువత జాతీయ జెండాలు చేత పట్టి, కేంద్ర ప్రభుత్వానికి, భారత సైన్యానికి మద్దతుగా నినదిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల బాలులు వేసే నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత సైన్యం చేసిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం భారతీయులకు గర్వకారణమన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని మట్టు పెట్టడానికి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి భారతీయులందరూ కట్టుబడి ఉండాలని, ఉంటామని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ వి వైద్య కళాశాలకు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జి రవి ప్రభు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్‌గా రెండోసారి పదవి బాధ్యతలు చేపట్టిన, డాక్టర్ జి.రవి ప్రభు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు, పారామెడికల్ విద్యార్థులకు, మెరుగైన వైద్య విద్యను అందించాలని, వైద్య అధ్యాపకులు ఉద్దేశించి ప్రసంగించారు, అందరి సహకారాలతో ఎస్ వి వైద్య కళాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముందు ఉంచాలని దానికి అందరు సహాయ, సహకారాలు అందించాలని, అప్పుడే పేద రోగులకు మెరుగైన వైద్యం అందించగలమని ఆయన తెలిపారు. తదుపరి రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు, సూపరిటెండెంట్‌గా మొట్టమొదటిసారిగా బాధ్యతలు చేపట్టన డాక్టర్ జె రాధా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో రుయా ఆసుపత్రిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మెరుగైన వైద్యం అందించే, పేద రోగల ఆసుపత్రిగా పేరు గడించాలని, ఈ సందర్భంగా అందరి వైద్యులను, వైద్య సిబ్బందిని, నర్సింగ్ సిబ్బందిని, రుయా అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందిని, కోరినారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల, వైస్ ప్రిన్సిపాల్స్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ ఏఎస్ కిరీటి, డాక్టర్ సునీత, వైద్య అధ్యాపకులు, వైద్య,నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.





## పోలేరమ్మను దర్శించుకున్న కట్టా వెంకటరమణారెడ్డి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మను టీడీపీ నాయకుడు కట్టా వెంకటరమణారెడ్డి దర్శించుకున్నారు. పోలేరమ్మ జాతరలో భాగంగా బుధవారం తెల్లవారుజామున అమ్మవారి ప్రతిమను పోలేరమ్మ గుడి ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తడికెల గుడిలో ప్రతిష్టించారు. ఉదయం నుండి భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కట్టా వెంకటరమణారెడ్డి శ్రీ పోలేరమ్మను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ పూజారులు వెంకటరమణారెడ్డికి శాలువా కప్పి సన్మానించారు.



## వడదెబ్బ పోషకాహారం వ్యక్తిగత శుభ్రత పై అవగాహన సదస్సు..

**చంద్రగిరి, మేజం న్యూస్:** చంద్రగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని కావమ్మ గుడి వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు 104 సెషన్ నందు ప్రజలకు వడ దెబ్బ, పోషకాహారం, వ్యక్తిగత శుభ్రత తదితర విషయాల పై, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి విచ్చేసిన, డిప్యూటి డెమో కిరణ్ కుమార్ వడ దెబ్బ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి లో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందువలన వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గం ల వరకు, ఎండకు తిరగ కుండా ఇంటి పట్టునే ఉండాలని అన్నారు. ఏమైనా పనులుంటే ఉదయం 10 నుండి 11 గంలలోపే చూసుకోవాలని,బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి తలకు రక్షణ గా ధరించాలని తెలిపారు. మంచి నీళ్ళు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. పుచ్చకాయలు, దోస కాయలు వంటి శరీరానికి చలువ చేసే పండ్లు, పండ్ల రసాలు



తీసుకుంటే మంచిదన్నారు. పలుచటి కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తల నొప్పి, వాంతులు వంటి వడ దెబ్బ లక్షణాలు ఉంటే, అటువంటి వారిని చల్లటి ప్రదేశంలో ఉంచి, ప్రథమ చికిత్స చేసిన తరువాత వారిని, వీలైనంత తొందరగా దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈ కార్య.క్రమంలో 104 వైద్యాధికారి డాక్టర్ శిరీష, హెల్త్ సూపర్ వైజర్ శ్యామల, గుర్రమ్మ, వెంకట రమణ, పావని ఆరోగ్య కార్యకర్తలు, సావిత్రి, రాజేశ్వరి, శశికళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా గంగ జాతర వేడుకలు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని టీకేమ్ పురం గ్రామంలో గంగ జాతర వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గంగ జాతర వేడుకలు సందర్భంగా గ్రామంలో గ్రామ దేవతను ప్రత్యేకంగా అలంకరించారు. పురవీధుల గుండా అమ్మవారిని ఊరేగించారు. భక్తులు అమ్మవారికి హారతులు ఇచ్చి తమ భక్తిని చాటుకున్నారు. గ్రామ పులిమేరలో వేప తోరణాలు, చల్ల పోసి ప్రక్రియతో గంగ జాతర మొదలైంది. జాతర సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి అమ్మవారి ఊరేగింపును తిలకించారు.

## నేటి తరానికి మార్గదర్శి బండి రామకృష్ణారెడ్డి

**– సంస్మరణ సభలో ద్రావిడ విశ్వవిద్యాలయ విసి ఆచార్య ఎం దొరస్వామి**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జీవితంలో ఎదురైన కష్టాలను జయించి ముందుకు నడిచిన పద్మశ్రీ ఆచార్య బండి రామకృష్ణారెడ్డి నేటి తరానికి గొప్ప మార్గదర్శి అని ద్రావిడ విశ్వవిద్యాలయ బాధ్య ఉపకులపతి ఎం దొరస్వామి అన్నారు. వెదురు కుప్పం మండలం మొండి వెంగనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆచార్య బండి రామకృష్ణారెడ్డి సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరైన దొరస్వామి మాట్లాడుతూ ద్రావిడ విశ్వవిద్యాలయానికి వ్యవస్థాపక ఉపకులపతిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రధాన ద్రావిడ భాషలైన తెలుగు తమిళం కన్నడం మలయాళం భాషలకు సమ ప్రాధాన్యం ఇచ్చి అందుకు అనుగుణంగా శాఖలను ఏర్పాటు చేయడంలో రామకృష్ణారెడ్డి కీలకపాత్ర పోషించారని కొనియాడారు. బండి రామకృష్ణారెడ్డి ఏర్పాటుచేసిన పరిశోధక మండలి ద్రావిడ భాషా సంస్కృతులకు ఎనలేని సేవ చేసిందని ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ద్రావిడ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ ఎం హరికృష్ణ అన్నారు. ప్రత్యేక అతిథి డాక్టర్ మురళీ క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ యూరప్ దేశాలలో పరిశోధన చేసి అక్కడివారిని మెప్పించడం కష్టసాధ్యమని అలాంటిది తెలుగు సింటాక్స్ పై రామకృష్ణారెడ్డి చేసిన పరిశోధన బ్రిటిష్ వారికి కూడా నచ్చిందని అన్నారు.

## వివిధ వేషధారణల అలంకరణలో గంగమ్మ భక్తులు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా రెండవ రోజైన బుధవారం బైరగి వేషంలో భక్తులు అలరించారు. అందులో తిరుపతికి చెందిన జనసేన నాయకులు బత్తిన మధుబాబు ఆధ్వర్యంలో బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ నందు తిరుపతి గంగమ్మ జాతర యొక్క విశిష్టతను వివరిస్తూ, ప్రెస్ క్లబ్ నుండి మేళతాళాలతో ఊరేగింపులతో గంగమ్మ గుడి వరకు కొనసాగింది. అనంతరం గుడి ఆవరణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఆకట్టుకున్న ప్రకృతి వ్యవసాయం ముఖాముఖి



**పాకాల, మేజర్‌న్యూస్:** వేము కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ కె . చంద్రశేఖర్ నాయుడు వారి ఆదేశాల మేరకు, ఎంబీఏ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ గురునాథ్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ప్రకృతి వ్యవసాయం ముఖాముఖి కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడుగు బడి మరణించిన మృతి చెందిన కుటుంబాలకు భరోసా



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వర్షాలకు ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలను శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పరామర్శించారు. నిన్న వర్షాలకు ప్రమాదవశాత్తు మృత్యువాత పడ్డ ఏర్పేడు మండలం వికృతమాల వద్ద ఎల్లప్ప రెడ్డి. చిందేపల్లి యస్సి కాలనీ ఆంజనేయులు, వారి భౌతిక కాయాలకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఆర్డిఓతో కలిసి పరామర్శించి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలియజేసిన పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవ రోజు వైభవంగా పద్మావతి అమ్మవారి పరిణయోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

భూదేవి అనుసరించారు. మొదటిరోజు మాదిరే శ్రీవారికి, అమ్మవార్లకు ఎదుర్కోలు, పూలమాలలు మార్చడం, పూలబంతులాట, నూతన వస్త్రధారణ తదితర కార్యక్రమాలు పూర్తయిన తరువాత కొలువు చేపట్టారు. ఈ కొలువులో భూపాల, వసంత, శంకరాభరణం, మలయమారుతం, మధ్యమావతి, యమునా కల్యాణి, నీలాంబరి రాగాలను సుమధురంగా ఆలపించారు. తరువాత హరికథ, నృత్యం, పురాణం, ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీవారు దేవేరులతో బంగారు తిరుచ్చిలో తిరువీధులగుండా ఊరేగుతూ ఆలయ ప్రవేశం చేయడంతో రెండవరోజు పరిణయోత్సవ వేడుక ముగిసింది.







# గంగమ్మ జాతరలో భక్తుల బైరాగి వేషధారణ

(మొదటిపేజీ తరువాయి)

అరాచకాలను అరికట్టేందుకు అవతరించిన దేవతగా భక్తులు గంగమ్మను భావిస్తారు. భక్తులు ప్రతిరోజూ భిన్నమైన వేషాలు– బైరాగి, బండ, తోటి, దొర, మాతంగి, సున్నపు కుండలు వేషాలు ధరించి అమ్మవారికి మొక్కులు చెల్లించి ఆశీస్సులు పొందవచ్చునని కోరుచున్నాము. ఈ వేషధారణ భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. భక్తులు వేప మండలు పట్టుకోవడం, ఒకరినొకరు తిట్టుకోవడం వంటి సంప్రదాయాలను పాటించడం విశేషం. ఆచారాలు, సంప్రదాయ వేషాలతొ గంగమ్మ తల్లిని సంతోషపెట్టేతె అనుగ్రహిస్తారని భక్తుల నమ్మకం. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించడం, ఆలయం భక్తులతో కిటకిటలాడటం ఈ జాతర వైభవం ప్రాముఖ్యత తెలియజేస్తున్నది.



# నిర్ణీత సమయంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పూర్తి చేయండి

## కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి స్మార్ట్ సిటీలో భాగంగా నగరంలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, స్మార్ట్ సిటీ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి తో కలసి సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య వివరించారు. జిల్లా కలెక్టర్, చైర్మన్



మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు అన్ని అనుమతులు మంజూరు చేశామని అన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని గడువు లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఏఈకాం ప్రతినిధులు బాలాజి, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ ఉన్న అంబులెన్స్ ద్వారా ప్రజల ప్రాణాలు రక్షించవచ్చు

## చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ ఉన్న అంబులెన్స్ ద్వారా ప్రజల ప్రాణాలు రక్షించవచ్చు అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రూ.35లక్షల విలువ గల అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబ్యులెన్స్‌ను చిత్తూరు, పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్, కె.మురళి మోహన్‌లతో కలసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద,అమర్ రాజా ఆస్పత్రి ఎండి డా.రమాదేవి,చుడా చైర్ పర్సన్ కటారి హేమలత తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజన్న ఫౌండేషన్ ద్వారా కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు రూ.35 లక్షలతో అంబులెన్స్, పూతలపట్టు నియోజకవర్గం పి.కొత్తకోట పాఠశాలకు రూ.15 లక్షలు మొత్తం రూ.50లక్షలు అందించడం జరిగింది. అంబులెన్స్‌లో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అడ్వాన్స్ సిఆర్‌పి సౌకర్యం ఉన్నాయన్నారు. జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. చిత్తూరు శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం కోరిక మేరకు రాజన్న ఫౌండేషన్ ద్వారా అందించిన అడ్వాన్స్ లైఫ్‌సపోర్ట్ అంబులెన్స్ ఆపదలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడంలో సహాయపడుతుందన్నారు. పాక్ తీవ్రవాద చర్యకు బదులిస్తూ భారత్ చేసిన వైమానిక దాడులకు చిత్తూరు నియోజకవర్గ ప్రజల తరపున అభినందనలు తెలిపారు. తీవ్రవాదాన్ని తరిమి కొట్టడానికి భారత ప్రధాని నరేంద్ర మోడి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం, భారత సాయుధ దళాలు తీసుకుంటు న్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్నానన్నారు. పూతలపట్టు ఎంఎల్ఏ మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక భాద్యతలో భాగంగా రాజన్న ఫౌండేషన్స్, అమరాజ సంస్థ, అమరా ఆసుపత్రి సంయుక్తంగా జిల్లాకు అడ్వాన్స్ లైఫ్‌సపోర్ట్ కలిగిన అంబులెన్స్, పి.కొత్తకోటలో ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణకు ఆర్థిక సహాయం అందించారన్నారు. పూతలపట్టు నియోజకవర్గం పి.కొత్తకోట నుండి చంద్రగిరి నియోజకవర్గం వరకు ఉన్న జాతీయ రహదారిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నవని, క్షతగాత్రులకు అత్యవసర వైద్య సహాయంతో ఆసుపత్రికి తరలించడానికి ఈ అంబులెన్స్ ఉపయోగపడుతుందన్నారు. సామాజిక భాద్యతలు నిర్వహించడంలో అమరాజ సంస్థ, అమరా ఆసుపత్రి, రాజన్న ఫౌండేషన్స్ తమ దాతృత్వాన్ని చాటడంలో ముందుటారన్నారు. ప్రభుత్వానికి సహకారం అందిస్తున్న సంస్థకు పూతలపట్టు నియోజక వర్గం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారత ప్రభుత్వం ఆర్మీ ద్వారా ఆపరేషన్ సింధూర్‌ను సమర్థవంతంగా నిర్వర్తించిందని, ఉగ్రమూకలను అంతం చేయడంలో భారత ప్రభుత్వానికి పూతలపట్టు నియోజకవర్గ ప్రజల తరపున పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. అమర్ రాజా ఆస్పత్రి ఎండి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి రూ.35 లక్షలతో అంబులెన్స్‌ను అందించామన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర వైద్య సేవలను అందించడంలో వైద్య వ్యవస్థ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నానన్నారు. చిత్తూరు జిల్లా తన పుట్టినిలు అని, అత్యవసర వైద్య సేవలు అందించడంలో అమరా ఆసుపత్రి తరపున సహాయం అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.పద్మాంజలి, మెడికల్ సూపర్ండెంట్ డాక్టర్ ఉషశ్రీ అపోలో హెడ్ నరేష్‌కుమార్ రెడ్డి సంబంధిత డాక్టర్లు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116




## రామ్మూర్తి 2వ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి అర్బన్ శెట్టిపల్లి పంచాయతీ వార్డు మెంబర్‌గా పనిచేసి ప్రజలకు విశేష సేవలందించిన రామ్మూర్తి 2, వర్ధంతి సందర్భంగా బుధవారం అతని మిత్రబృందం ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అలిపిరి బాలాజీ లింక్ బస్టాండ్ వద్ద 2 వందల మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అర్ అర్ యాదవ్ మాట్లాడుతూ తమ మిత్రుడు రామ్మూర్తి శెట్టిపల్లి పంచాయతీలో వార్డు మెంబర్ గా పని చేస్తూ అనేక సేవా కార్యక్రమంలో చేశారని గుర్తు చేశారు.. నేటికీ ఆయన జ్ఞాపకాలు మమ్మల్ని వెంటాడుతున్నాయని అన్నారు.. సమాజంలో ప్రతి ఒక్కరూ వారి స్నేహితులు కానీ బంధువులు కానీ మృతి చెందితే వారి జ్ఞాపకార్థం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే మృతి చెందిన వారి ఆత్మ కు శాంతి చేకూరుతుందని పేర్కొన్నారు.. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో సమాజానికి తమ వంతుగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి మిత్రబృందం ,తిరుపతి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ విజయ్ యాదవ్,, రాజు ,చిట్టిబాబు విజయ్, తదితరులు పాల్గొన్నారు..

## పోలేరమ్మ జాతరలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ జాతర సందర్భంగా గూడూరు రఘునాథ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ను మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. అనంతరం భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ,టీడీపీ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్,మాజీ జడ్పిటిసి సభ్యులు పేరం శెట్టి శ్రీ రామ ప్రసాద్,శ్రీ పోలేరమ్మ జాతర కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తులసి నాదం నాయుడుకు సత్కారం




**పలమనేరు, మేజర్‌న్యూస్:** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పైనేని తులసి నాదం నాయుడు ను ఉపాధ్యాయ మిత్రులు సత్కరించారు. బుధవారం కళామందిరంలో తెలుగు భాషకు చేస్తున్న సేవలకు గాను వేసవి శిక్షణా తరగతులలో భాగంగా సత్కరించి మరిన్ని పురస్కారాలు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఇందిరా, పుష్ప, భార్గవి, బేరి వాణి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఉచిత సమ్మర్ క్లాసులు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి ద చిల్డ్రన్ చెస్ అసోసియేషన్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి వీధి శ్రీ సరస్వతీ శిశు మందిర్ నందు 15.5.2025 నుండి 25.5. 2025 వరకు శ్రీకాళహస్తి అర్బన్. రూరల్, ఏర్పేడు, తొట్టంబేడు, కేవీబి పురం. బుచ్చి నాయుడు కండ్రిగ మండలాలు సంబంధించిన 15 సంవత్సరాలు లోపు బాల బాలికలకు ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించి తదుపరి చెస్ పోటీలు అండర్ 7, అండర్ 9 అండర్ 11 అండర్ 13, అండర్ 15 వయస్సు వారీగా పోటీలు జరుపబడును. కావున ఆసక్తి ఉన్నవారు మీ పిల్లలను సమ్మర్ చెస్ కోచింగ్ కు పంపించవలసిందిగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్ బాబు శ్యాం ప్రసాద్ నిర్వాహకులు తెలియజేశారు. సంప్రదించవలసిన నెంబర్లు. ఏం.సురేష్ బాబు: 9866381262, ఏం.వి.శ్యాం ప్రసాద్ : 9866667962, ఎ.బాల సుబ్రమణ్యం : 9440168015, కె.సూర్య ప్రకాష్ : 9848065445, సి. భక్తవత్సలయ్య : 9848477855. పై నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం : హామీలు అమలు దిశగా చర్యలు

- స్వలాభం కోసం వేరు కుంపటి
- శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సమావేశంలో పలు అంశాలపై చర్చ
- ఏకగ్రీవంగా చర్చనీయాంశాలుపై తీర్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సాధారణ సమావేశం బుధవారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సమావేశం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటేశ్వర బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టులు సంక్షేమమే లక్ష్యంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సభ్యులందరు ఏకగ్రీవ అమోదంతో పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో పలువురు సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ ఒక సంవత్సరం కాల పరిమితితో ఏర్పాటు అయిన ఈ శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యవర్గం బాధ్యతలు చేపట్టి ఆరు నెలల కాలం గడిచిందన్నారు. కార్యవర్గం ఎన్నికైన రోజులు వ్యవధిలోనే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రెస్ క్లబ్ కు మున్సిపాలిటీకి చెందిన పాత ఈ సేవా కార్యాలయం వద్ద కార్యాలయానికి గదిని కేటాయించారని తెలిపారు. అలాగే ఈ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఆ తర్వాత ఎన్నికైన కార్యవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణకు ప్రమాణ స్వీకారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ సమయంలో ఇదివరకు ప్రెస్ క్లబ్ కమిటీలో ఉన్న, సభ్యులు కొంత మంది వివిధ కారణాలతో తటస్థంగా ఉంటూ వచ్చారు. కమిటీ సభ్యులు పలుమార్లు ఆహ్వానం పలికితే కొంత మంది మాత్రం ప్రెస్ క్లబ్ కార్యాలయానికి రాగా మరికొంత మంది మాత్రం స్పందించ లేదు. నూతన కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ప్రెస్ క్లబ్ సభ్యులుగానున్న జర్నలిస్టు మిత్రుల సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. అందులో ప్రధానంగా ప్రెస్ క్లబ్ కు సొంత భవనం, జర్నలిస్టుల సంక్షేమ నిధి వంటి పలు హామీలు ఉన్నాయి. ప్రెస్ క్లబ్ సొంత భవనానికి అవసరమైన స్థలం విషయమై ఇప్పటికే ఎమ్మెల్యేతో చర్చించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సమయంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గంలో ఉంటూ జవాబుదారితనంతో వ్యవహరించకుండా స్వలాభం కోసం పలుచోట్ల పాల్పడిన వ్యతిరేక కార్యక్రమాల దృష్ట్యా కొంత మందిని తొలగించడం జరిగిందని తెలిపారు. దీంతో వారు తమ ప్రాబల్యం కోసం కొన్ని రాజకీయ శక్తులతో కలిసి తటస్థంగా ఉంటూ వచ్చిన కొంత మందితోపాటు మరి కొంత మంది కొత్త వారితో కలిసి పోటీ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని ఏకగ్రీవ నిర్ణయానికి ఈ సమావేశంలో సభ్యులు వచ్చారు. ప్రస్తుత ప్రెస్ క్లబ్ కార్యవర్గం తొలుత నిర్ణయించిన మేరకు ఏడాది పాటు కొనసాగుతుందని, ఆ తర్వాత సర్వసభ్య సమావేశంలో సభ్యుల అమోదంతో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటైన పోటీ ప్రెస్ క్లబ్ ఎవరి కనుసన్నల్లో నడుస్తోందో స్పష్టతనిస్తోందనే అభిప్రాయన్ని ఈ సమావేశంలో పలువురు వ్యక్తం చేశారు. అనంతరం ప్రస్తుత ప్రెస్ క్లబ్ లో ఉంటూ మరో వైపు వెళ్లిన వారి సభ్యత్వాలను పూర్తిగా రద్దు చేయాలని నిర్ణయించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సొంత భవన నిర్మాణం, జర్నలిస్టుల బీమా, రాజీవ్ నగర్ కాలనీలో ఇంటి స్థలాల విషయమై చర్చించి ఇచ్చిన హామీ మేరకు అమలు జరిగేలా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు. తద్వారా హామీల అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కార్యవర్గ సభ్యులు ప్రకటించారు. జర్నలిస్టుల పేరుతో తప్పులు చేస్తున్న వారి పట్ల కఠిన వైఖరి అవలంభించి విలువల పరిరక్షణకు కృషి చేయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, పలు ప్రధాన పత్రికలు, ఛానళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలంలో ఉన్న రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు వెలుగు సమైక్య కార్యాలయంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని డి డి హెచ్ మధుసూదన్ రెడ్డి, ఏపీ ఎంఐ పి పిడి బాలసుబ్రమణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయం సులభతరంగా ఆకర్షణీయంగా తక్కువ పెట్టుబడితో నిశ్చితంగా మరియు లాభదాయకంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిచో వ్యవసాయం వదిలి వేరే రంగంలో మారిపోతారు. వ్యవసాయంలో లాభదాయకంగా లేకపోవుటకు గల కారణాలు, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ కూలీలు లభ్యత చాలా కష్టంగా ఉంది, మరి ముఖ్యంగా మన దక్షిణ భారతదేశంలో ఇంకా ఎక్కువగా ఉంది. ప్రజలు ఎక్కువగా వ్యవసాయ మనకు సంబంధం లేని పనులు వైపు మొగ్గు చూస్తున్నారు. ఆయిల్ ఫామ్ సాగువలన కలిగే లాభాలు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం పొందవచ్చు. తక్కువ కూలీలతో ఎక్కువ ఎకరాలు సాగు చేయవచ్చు. ప్రకృతి వైపరీత్యాల భయం లేదు. పంట నష్టం ప్రమాదం లేదు. పండించిన పంటను సులభంగా అమ్ముకునే విధంగా కలిగియుండును. దళారీల వ్యవస్థ లేకుండా ప్రభుత్వ నిర్ణయం పారదర్శకంగా పామ్ ఆయిల్ గెలల సేకరణ జరుగును. పామ్ ఆయిల్ పంటను ఇతరులు దొంగిలించుటకు అనుకూలం కాదు. కావున రైతుల దొంగల భయం లేదు. మనదేశంలో 14 0 కోట్లు పైగా పెరిగిన జనాభా వారి అవసరాలకు పెరుగుతున్న వంటనూనెల డిమాండ్ దృష్ట్యా ఈ పంట ను దీర్ఘకాలం లాభాల బాటలో పయనిస్తుంది. ప్రతివారం రోజులకు గెలల కోత, మరియు ప్రతి వారము బ్యాంక్ ద్వారా చెల్లింపు జరుగును. ఏపీ ఆయిల్ ఫామ్ చట్టం 1993 ద్వారా ఆయిల్ ఫామ్ రైతులకు ప్రయోజనాలను పరిరక్షణ కలుగును ఏ పంటకు లేనివిధంగా ఈ పంట మార్కెట్ వడిదుడుకులకు తట్టుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం చే 11,000 కోట్ల రూపాయలతో కేటాయించబడిన రైతుల స్థిరమైన ధరను పొందుటకు వయబిలిటీ గ్యాస్ అండ్ ధర అందుబాటులోకి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, త్రీ ఎఫ్ జిఎం విజయ ప్రసాద్, లోకేష్, వ్యవసాయ శాఖ అధికారిని హేమలత అగ్రిఫేడ్ వెంకట ముని, జయరాం నాయుడు వెంకట ముని, జయరాం నాయుడు, వెంకట ముని, విజయశ్రీ గురునాథ్ మేస్త్రి రైతులు సిబ్బంది పాల్గొన్నారు.






## ఉగ్రవాదుల భరతం పట్టిన ఇండియన్ ఆర్మీ ధైర్య సాహసాలకు సెల్యూట

**- కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు**



తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్: భారతదేశంలో అశాంతిని, మారణహోమం సృష్టిస్తూ పాకిస్తాన్ అండతో దేశ సరిహద్దులకు అవతల దాక్కున్న ఉగ్రమూకల స్థావరాలను ఆపరేషన్ సింధూర్ చేపట్టి ధైర్య సాహసాలతో ధ్వంసం చేసిన భారత దేశ సైన్యానికి సెల్యూట్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు తెలియజేశారు. ఉగ్రవాదులను అంతంచేడానికి పాకిస్తాన్ లోని 4, పాక్ ఆక్రమిత కాశ్మీర్లో 6 చోట్ల ఉన్న ఉగ్రవాద శిక్షణ శిబిరాలే లక్ష్యంగా భారత సైన్యం చేసిన దాడులు ఉగ్రవాదులకే కాకుండా వారిని ప్రోత్సహిస్తున్న వారి గుండెలను సైతం బద్దలు కొట్టాయన్నారు. మరోసారి భారతదేశంలో దాడులకు పాల్పడాలంటే వెన్నులో వణుకు వచ్చేలా భారత సైన్యం సాహసోపేతంగా చేసిన దాడులు పెహల్గాం మృతుల ఆత్మలనే కాకుండా యావత్ భారత ప్రజల హృదయాలను సంతోషపరిచిందన్నారు. ప్రపంచ దేశాలకు భారతదేశ సైన్యం శక్తిసామర్థ్యాలను తెలియజేసినట్లయ్యిందని పేర్కొన్నారు. పాకిస్తాన్ ప్రజలకు చిన్న దెబ్బ తగలకుండా ఉగ్ర వాదుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని చేసిన దాడులు యావత్ ప్రపంచాన్ని అబ్బురపరిచాయని తెలిపారు. భారతీయుడిగా తాను ఈ దాడులను సమర్థిస్తూ భారత సైన్యానికి సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.